Estd. 1938
ఆంధ్రప్రభ
Andhraprabha
Journalism first!
స్మార్ట్ ఎడిషన్
Evening 6 pm
శుక్రవారం 27-10-2023
తెలంగాణ • ఆంధ్రప్రదేశ్

డబ్బు కట్టల అహంకారంతో వచ్చేవారికి, పూట పూటకు మాటలు మార్చేవారిని, పిచ్చి రాజకీయాలతో వచ్చేవారికో అవకాశం ఇస్తే వాళ్లు గెలుస్తరు కానీ, ప్రజలు ఓడిపోతారు.
– బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్

రైతుబంధుకు రాం రాం.. దళిత బంధుకు జైభీమ్ కరెంట్ కాటగలుస్తది.. కైలాసం వైకుంఠపాలి ఆటలో మల్ల పెద్దపాము మింగినట్టు అయితది కత.. డబ్బగ అహంకారంతో ఏదైనా చేస్తమనుకునే వారికీ గుణపాఠం చెప్పాలే.. కోట్లకు కోట్లు ఖర్చుపెట్టి.. డబ్బులు తీసుకుని ఏమారిస్తే అదే చేయిపెట్టి మీ కడుపుల పేగులు లాగుతరు..



## బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే..
# పాలేరుకు మోక్షం!
### ఇది నిజం కాదా?

ఖమ్మం జిల్లాను అతని చేతిలో పెడితే ఒక్క సీటు గెలిపించాడు. ఎవరు ఎవరికీ అన్యాయం చేశారో మీరే చెప్పాలి. నమ్మి చేరదీస్తే నేనే మోసం చేసినట్టు ఇప్పుడు కొంతమంది మాట్లాడుతున్నారు. ఎవరు ఏం చేశారో మీకంతా తెలుసు.. డబ్బు ఉందన్న అహంకారంతో కొంతమంది ఇష్టమున్నట్టు మాట్లాడితే వారికీ తగిన గుణపాఠం చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ కనుక అధికారంలోకి వస్తే ఆగమయ్యేది మనమే.. రైతు బంధు బంద్ చేయాలని వారు అంటున్నారు. బంద్ చేద్దామా? మోసపోదామా? గోసపడుదామా?. 24 గంటల కరెంట్ కవాల్నా.. కాంగ్రెస్ వాళ్లు చెప్పే 3 గంటల కరెంట్ కావాల్నా? మీరే తెల్చుకోవాలి.. బీఆర్ఎస్ వచ్చిన తర్వాతనే పాలేరుకు మోక్షం వచ్చింది. పాలేరుకు మంచినీళ్లు ఇచ్చే ఆలోచన ఆనాడు ఎవరూ చేయలేదు. ఎండిపోయిన చెరువులు నిండుగా నీళ్లుపారుతున్నాయి. నరం లేని నాలుక ఏదైనా మాట్లాడుతది కానీ, సత్యం మారదు..

2

**కాంగ్రెస్ వాళ్లు రైతుబంధు బంద్ చేస్తారట..**
- 24 గంటల కరెంట్‌ను 3 గంటలు చేస్తరట..
- బూటకపు, మాయమాటలు నమ్మి మోసపోవద్దు..

**నమ్మితే నట్టేట ముంచేస్తరు..**
- పాలేరును మంచినీళ్లు ఇచ్చే ఆలోచన ఎవరూ చేయలే
- బీఆర్ఎస్ వచ్చిన తర్వాతనే భక్తరామదాసు పూర్తయ్యింది..
- ఎండిపోయి ఉండే పాలేరు చెరువులు ఎండాకాలంలో నిండుగా పారుతున్నాయి



3

# బీఆర్ఎస్‌కు.. బిగ్ షాక్!
### కాంగ్రెస్ గూటికి నీలం మధు
- పటాన్‌చెరు టికెట్ ఖాయమేనా?
- ఎన్ఎంఆర్ యువసేనలో ఫుల్ ఖుషీ

పటాన్‌చెరులో బీఆర్ ఎస్ కు బిగ్ షాక్ తగిలింది. ఈ నెల16న బీఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ముదిరాజ్ సామాజిక రాష్ట్ర నేత, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు కారు దిగి, హస్తం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో పటాన్ చేరులో కాంగ్రెస్ తిరుగులేని శక్తిగా ఎదిగిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. స్థానికంగా బీఆర్ఎస్‌కు ఎదురీత తప్పదేమోనని ఆ పార్టీకి చెందిన పలువురు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉంటే పటాన్ చెరు అసెంబ్లీ టికెట్‌పై హామీ తీసుకునే నీలం మధు కాంగ్రెస్‌లో చేరారని స్థానికంగా టాక్ వినిపిస్తోంది. దీంతో ఎన్ఎంఆర్ యువసేన రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు చేసుకుంటుంది.
- ప్రభ న్యూస్ బ్యూరో, ఉమ్మడి మెదక్



కాంగ్రెస్ టికెట్ల కేటాయింపుపై ఆ పార్టీకి చెందిన కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం జరగలేదని అభిప్రాయపడ్డారు. బీసీలు, కమ్మలకు టికెట్ల కేటాయింపులో ప్రాధాన్యం దక్కలేదన్నారు. అలాగే బయటనుంచి వచ్చిన వారికి అధిక ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపించారు. తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థుల రెండో జాబితాను ఆ పార్టీ అధిష్టానం ఇవాళ.. లేదా రేపు విడుదల చేయొచ్చని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో రేణుకా వ్యాఖ్యలు పార్టీలో కాకరేపుతున్నాయి.

3

# కమ్మలు అంటే.. అంత లోకువా?
### టికెట్ల కేటాయింపుపై రేణుకా అసంతృప్తి
- దమ్మున్న వారికి టికెట్లు ఇవ్వాలి

# ఒకే అభ్యర్థి
### బీజేపీ సెకండ్ లిస్ట్
ఒకే ఒక్క అభ్యర్థితో బీజేపీ రెండో జాబితా విడుదల



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం రెండో జాబితాను బీజేపీ శుక్రవారం విడుదల చేసింది. అయితే ఈ జాబితాలో ఒకే ఒక్క అభ్యర్థి పేరు ఉండడం గమనార్హం. మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ టికెట్‌ను ఏపీ జితేందర్‌రెడ్డి తనయుడు మిథున్ రెడ్డికి కేటాయించారు.


Telangana Legislative Assembly Election 2023

| Sl. | Legislative Assembly Constituency No. & Name | | Name of Candidate |
|---|---|---|---|
| 1. | 74 | Mahbubnagar | Shri AP Mithun Kumar Reddy |

(Arun Singh)
National General Secretary & Incharge, Head Quarter

# బీసీనే.. సీఎం చేస్తాం
### అధికారంలోకి వస్తే వారికే చాన్స్
- అవి రెండూ కుటుంబ పార్టీలే..
- సోనియాకు రాహుల్‌ని ప్రధాని చేయాలనే ఆలోచన
- కేసీఆర్‌కు కేటీఆర్‌ను సీఎం సీట్లో కూర్చోబెట్టాలని ఆశ
- సూర్యాపేట సభలో అమిత్ షా

**మోదీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం**



4

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ వర్గానికి చెందిన వ్యక్తినే ముఖ్యమంత్రి చేస్తామని బీజేపీ అగ్రనేత , కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సూర్యాపేటలో నిర్వహించిన బీజేపీ జన గర్జన సభలో ప్రసంగిస్తూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ బీసీలకు చేసిందేమి లేదని విమర్శించారు. అవి రెండూ కుటుంబ పార్టీలేనని, రాహుల్‌ని ప్రధాని చేయాలని సోనియా గాంధీ.. కేటీఆర్‌ను సీఎం చేయాలని కేసీఆర్ ఆశపడుతున్నారని ఎద్దేవా చేశారు.

**నేను పనికొస్తా అనుకుంటేనే ఓటేయండి**
- సిరిసిల్లలో యువతతో కేటీఆర్ ఆత్మయ సమ్మేళనం
- అభివృద్ధే నా కులం.. సంక్షేమమే నా మతం అంటూ ప్రసంగం

4

# రాహుల్ గాంధీ.. రాజకీయ అజ్ఞాని
### బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ బీటీమ్
- కాంగ్రెస్ అమ్ముడుపోతుంది..
- బీఆర్ఎస్ కొనుగోలు చేస్తుంది
- కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



3

# ఎన్నాళ్లు.. ఈ కన్నీళ్లు!
### గుడారాలలోనే జీవితాలు
- పరిహారం, పునరావాసం.. ఓ ప్రహసనం
- అన్నమయ్య డ్యామ్ బాధితుల కడగండ్లు
- ఒకప్పుడు పాడిపంటలు.. ఇప్పుడు కష్టనష్టాలు
- అమలుకాని సీఎం జగన్ హామీలు
- బ్యాంకర్ల నుంచి నిత్యం వేధింపులు
- మారటోరియానికి నోచుకోని బాధితుల

2



అది ఒకప్పుడు మరో కోనసీమ ఆ ప్రాంతం. ఏడాదంతా పచ్చగా కనిపించే పైర్లు. ఇండ్ల నిండా ధాన్యం.. సంవత్స రానికి రెండు పంటలు. కరువు తెలియని సుభిక్షమైన ప్రాంతం. అదే అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం. అన్నమయ్య ప్రాజెక్టు పరీవాహక ప్రాంతం. కరువు కాటకాల మాట ఎలా ఉంటు-ందో కూడా తెలియని ఆ ఊర్లు ఇప్పుడు వల్లకాడుగా మారాయి. 2021వ సంవత్సరం నవంబర్ 19. తెల్లవారు జాము వరకు ఆ పల్లెలు సంపన్నమైనవి. అదేరోజు ఉదయం 10గంటల తర్వాత సర్వం కోల్పోయి నిర్జీవంగా మారిన శిథిలప్రాంతాలుగా మారాయి. విధి వక్రీకరిస్తే ఎంతటి వారైనా కుదేలైపోతారనే అంశానికి నిలువెత్తు నిదర్శనం. అన్నమయ్య జిల్లాలోని రాజంపేట మండలం చెయ్యేరు ప్రాజెక్టు వరద ప్రాంతం.